నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జోగులాంబ గద్వాల

బుధవారం 25 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 25, 2023
JOGULAMBA GADWAL
పేజీలు PAGES : 12



అచ్చంపేట పట్టణంలో ముస్తాబవుతున్న సీఎం కేసీఆర్ సభా ప్రాంగణం

# గులాబీ దూకుడు

- ఉమ్మడి పాలమూరు జిల్లాలో 'కారు' జోరు
- ఎన్నికల ప్రచార సభలతో దూసుకెళ్తున్న బీఆర్ఎస్
- ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థుల విస్తృత పర్యటన
- మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న నాయకులు
- ప్రగతికే పట్టం కడుతామంటూ ఎక్కడికక్కడ తీర్మానాలు
- 26న అచ్చంపేట, వనపర్తిలో సీఎం కేసీఆర్ బహిరంగసభలు
- కాంగ్రెస్ పార్టీలో వీడని అనిశ్చితి
- టికెట్లు కేటాయించక పోవడంతో బీజేపీ నేతల డైలమా

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో గులాబీ దళం దూకుడు పెంచింది. ఆయా నియోజక వర్గాల్లో బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థులు ప్రచారాన్ని మొదలుపెట్టారు. కాగా, గ్రామాల్లో బీఆర్ఎస్ నేతలు మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్నారు. ప్రచారాలకు వెళ్లిన మంత్రులు, ఎమ్మెల్యేలతో 'కారు గుర్తుకే ఓటు వేస్తాం.. అభివృద్ధికే పట్టం కడుతాం.. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర పార్టీల నాయకులను రానీయం' అంటూ ప్రజలు తెగేసి చెబుతున్నారు. ఇదిలా ఉండగా, ఈ నెల 18న జడ్చర్ల నుంచి సీఎం కేసీఆర్ ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. రెండో విడుత ప్రచారంలో భాగంగా ఈ నెల 26వ తేదీన అచ్చంపేట, వనపర్తిలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బహిరంగసభలు నిర్వహించనున్నారు. ఇందుకుగానూ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు జనసమీకరణ చేస్తున్నారు. భారీ ఎత్తున బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు తరలివచ్చేలా ఏర్పాట్లు చేపడుతున్నారు. వరుసగా గులాబీ బాస్ పర్యటిస్తుండడంతో ప్రతిపక్ష పార్టీల నేతల్లో గుబులు రేపుతున్నది. కాంగ్రెస్ పార్టీ టికెట్లు కేటాయించిన స్థానాల్లో స్థానిక నేతల నుంచి అసమ్మతి సెగ తగులుతుండడంతో ఏం చేయాలో పాలుపోక అధిష్టానం తలలు పట్టుకుంటున్నది. బీజేపీ ఉమ్మడి జిల్లాలో రెండు స్థానాల్లో మాత్రమే టికెట్లు కేటాయించడంతో ఆశావహుల్లో డైలమా నెలకొన్నది. క్లీన్ స్వీప్ లక్ష్యంగా బీఆర్ఎస్ దూసుకుపోతుంటే.. కారు స్పీడు తట్టుకోలేక ప్రతిపక్షాలు చతికిలబడుతున్నాయి.

- మహబూబ్ నగర్, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

సెంటర్ స్ప్రెడ్‌లో..





కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దంటూ గద్వాలలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న కర్ణాటక రైతులు

# కాంగ్రెస్‌కు ఓటేస్తే గడ్డు కాలమే..

- 'హస్తం' నేతలకు చేయందిస్తే కష్టాలు తెచ్చుకున్నట్లే..
- ఆరు హామీలు ఆరు నెలలు కూడా ఉండవు
- మా వద్ద మూడు గంటల కరెంట్ కూడా లేదు
- తెలంగాణలో రైతుల కోసం అమలవుతున్న పథకాలు భేష్
- గద్వాలలో ప్లకార్డులతో కర్ణాటక రైతుల ఆందోళన

సెంటర్ స్ప్రెడ్‌లో..

'కాంగ్రెస్‌కు ఓటేస్తే గడ్డుకాలమే.. హస్తం పార్టీకి చేయూతనందిస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లే.. ఆరు గ్యారెంటీలకు ఆశపడి మద్దతిస్తే మన గోతి మనం తీసుకున్నట్లే.. మా వద్ద ఐదు హామీలకు మోసపోయి అధికారం కట్టబెట్టాం.. వాటిలో ఇప్పటివరకు ఒక్కటి కూడా అమలు కావడంలేదు. మహిళల కోసం ఉచిత బస్ సౌకర్యం కల్పించడంతో చాలా మంది పుణ్యక్షేత్రాలకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు.. గత ప్రభుత్వాలు 12 గంటల విద్యుత్ ఇస్తే.. స్కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కనీసం మూడు గంటలు కూడా కరెంట్ ఇవ్వడం లేదు. పంటలు ఎండిపోతున్నా.. రైతులు మరణిస్తున్నా కన్నడ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మా బాధలు వర్ణనాతీతం. తెలంగాణ రాష్ట్రంలో రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసున్నారు. ఇలాంటి ఒక్క పథకం కూడా మా వద్ద లేదు.' అంటూ గుండెల్లోని బాధను వ్యక్తపరుస్తూ కర్ణాటక రాష్ట్రం రాయిచూర్‌కు చెందిన రైతులు మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ రోడ్డుపై బైఠాయించారు.

- గద్వాల, అక్టోబర్ 24



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే బండ్ల

8

## మైనార్టీలకు అండగా బీఆర్ఎస్

- పేదల సంక్షేమమే సర్కారు ధ్యేయం
- లబ్ధిదారులు అండగా నిలవాలి
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- కారెక్కిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

## నేత్రపర్వం తెప్పోత్సవం

- తుంగభద్రానదిలో జలవిహారం చేసిన జోగులాంబ, బాలబ్రహ్మేశ్వరస్వామి
- ముగిసిన నవరాత్రి ఉత్సవాలు

8



నదిలో విహరిస్తున్న ఆదిదంపతులు